
# మృత్యువుకౌగిలి



## ద్వివేదుల సోమనాథశాస్త్రి

"పదిలక్షలు తీసుకొని పరారైన బ్యాంక్ మేనేజర్ చిత్తరంజన్ అరెస్ట్" పొద్దున్నే పేపర్లో పడిన ఈ వార్త చదివి ఆనందరావు ఆశ్చర్యపోయాడు. అంతకు మించి మనిషి బ్రతికెవున్నాడు కదా అని సంతోషించాడు. ఎందుకంటే అది పదేళ్ల కిందట జరగిన సంఘటన. ఇప్పటికే ఆ విషయం అందరూ మరచిపోతున్నారు.

చిత్తరంజన్, ఆనంద్ ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు. ఒకే ఊరిలో ఒకే వీథిలో ఉండేవారు. ఒకేక్లాసులో చదివేవారు. కలిసి ఆడుకునే వారు. చిత్తరంజన్ మంచి స్నేహితుడు. ఇద్దరూ డిగ్రీ వరకూ ఒకే దగ్గర చదువుకున్నారు. బి.కాం. పాసైనాక పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుడానికి చిత్తరంజన్ యూనివర్సిటీలో చేరడానికి వేరే ఊరికి వెళ్లిపోయాడు. అక్కడ యూనివర్సిటీ హాస్టల్ లో ప్రవేశించాడు. ఆనంద్ బి.ఇడి. చేసి ఆ ఊరిలోనే ఒక హైస్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నాడు.

అలా ఇద్దరూ దూరమయారు కొన్నాళ్లు ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినా రానురాను తగ్గిపోయాయి తర్వాత తర్వాత ఒకరి విషయాలు ఒకరికి తెలియకుండా పోయాయి. ఆనంద్ జీవితంలో చెప్పవలసిన మార్పులేమీ జరగలేదు. ఉద్యోగం అవగానే వివాహం చేసుకున్నాడు. ఇంట్లోనే ఉంటూ కడుపులో చల్ల కదలకుండా స్కూలుకు వెళుతూ రొటీన్‌గా గడిపేస్తున్నాడు.

ఒకరోజు డబ్బు తీసుకుందామని బ్యాంకుకు వెళ్ళాడు. అక్కడ అనుకోకుండా చిత్తరంజన్ కనబడేసరికి ఆనంద్ ముఖం ఇంతైంది! చిత్తరంజన్ కూడా ఆనంద్‌ని చూసి అమితానందం పొందాడు. "ఎప్పుడొచ్చా"వని ఆనంద్, "ఇక్కడే ఉన్నావా?" అని చిత్తరంజన్ పలకరించుకున్నారు. ఆనంద్ చేయిపట్టుకుని ఆప్యాయంగా మేనేజర్ రూములోకి తీసుకువెళ్లాడు చిత్తరంజన్.

"మేనేజర్‌గా ట్రాన్స్‌ఫరై వచ్చి వారంరోజులే అయింది. నీ గురించి కనుక్కుందాం అనుకుంటుండగానే నువ్వే వచ్చావు. అసలు నువ్విక్కడే ఉంటావని అనుకోనేలేదు!" అని అన్నాడు.

"నాకిక్కడే ఉద్యోగం దొరికింది. అంచేత ఇక్కడే ఉండిపోయాను" అని ఆనంద్ అన్నాడు. ఇద్దరూ కాసేపు కబుర్లాడుకున్నారు. మెసంజర్‌ని పిలిచి విత్‌డ్రాయల్ పాస్‌బుక్ పంపించి డబ్బు తెప్పించి ఇచ్చాడు.

అప్పటినుండి వాళ్లిద్దరూ ఒకళ్లనొకరు వదిలి ఉండలేదు. మళ్లీ వాళ్ల స్నేహం పూలు పూచింది. చిత్తరంజన్ మేనేజర్ హోదాలో ఉన్నా ఆనంద్ పట్ల అతనెప్పుడూ ఆ వ్యత్యాసం చూపెట్టలేదు. ఎప్పుడు చిన్ననాటి స్నేహితుడుగానే చూశాడు. కొద్దిరోజుల్లో ఇల్లు చూసుకొని భార్యని తీసుకువచ్చాడు. ఒక బాబు కూడా ఉన్నాడు.

ఆనంద్ జీవితం నల్లేరు మీద బండిలా సాగిపోయినా చిత్తరంజన్ జీవితంలో మాత్రం చాలా సంఘటనలు జరిగాయి. చిత్తరంజన్ పోస్టు గ్రాడ్యుయేషన్ చేయడం కోసం హాస్టల్‌లో ప్రవేశించిన ఏడాది లోపునే తల్లీ, తండ్రీ కారు ఏక్సిడెంట్‌లో పోయారు. తండ్రికి ఉద్యోగరీత్యా వచ్చిన డబ్బుతో చదువు పూర్తి చేసి బ్యాంకులో ఉద్యోగం రాగానే జాయిన్ అయిపోయాడు. తర్వాత మేనేజర్ ప్రమోషన్ మీద ఆనంద్ ఉంటున్న ఊరికే వచ్చాడు. వచ్చిన మరో ఏడాదిలో మరో పాప కూడా పుట్టింది. ఆనంద్‌కు ఇద్దరూ ఆడపిల్లలే. ఇద్దరి కుటుంబాలూ కూడా దగ్గరయ్యాయి.

అయిదేళ్లు ఇట్టే గడిచిపోయాయి. ఉన్నట్టుండి ఒకరోజు "పదిలక్షల డబ్బు తీసుకుని బ్యాంకు మేనేజర్ చిత్తరంజన్ పరారు" అని ఉదయాన్నే పేపర్లలో పడింది. అది చదివిన ఆనంద్ నమ్మలేకపోయాడు. అలాటి పని చేయడానికి చిత్తరంజన్‌కి అవసరమేమొచ్చింది? హాయిగా సుఖంగా గడపడానికి సరిపడే జీతం, స్వర్గం లాటి ఇల్లు, మంచి భార్య, ముత్యాలలాటి పిల్లలూ, ఇంకా అతనికేం కొరత? ఎంత ఆలోచించినా ఆనందరావుకేం అర్థం కాలేదు.

అంతా ఒక్కసారి గుప్పుమంది. పోలీసులు చిత్తరంజన్ ఇంటికి వెళ్లి సోదా చేశారు. చిత్తరంజన్ భార్యని ఎన్నో విధాల ప్రశ్నించారు. ఆమె తనకేమీ తెలియదని నెత్తీ నోరూ కొట్టుకొని చెప్పింది. తనకు కూడా చెప్పకుండా వెళ్లిపోయాడని ఏడుస్తూ చెప్పింది. ఇంట్లో చిల్లిగవ్వకూడా దొరకలేదు. ఎక్కడకు వెళ్లిందీ, ఏమిటి కూడా ఆచూకీ తెలియలేదు.

ఈ సంగతి తెలిశాక ఆమెను పలకరించి ఓదార్చడానికి ఆనంద్ వెళ్లాడు. ఆనంద్‌ని చూసి ఆమె చాలా సిగ్గుపడింది. అతనితో మాట్లాడడానికీ ముఖం చాటేసింది. కాని ఆమెలోని దుఃఖం ఆగలేదు. మౌనంగా ఏడ్వసాగింది.

ఇలాటి పని ఎందుకు చేశాడో అర్థం కావడం లేదు. వాడు అలాటివాడు కాదు. ఇందులో ఏదో మనకు తెలియని విషయం ఉంది. "తప్పకుండా తిరిగి వస్తాడు ఊరుకో చెల్లెమ్మా!" అని ఊరడింపుగా అన్నాడు.

"ఏం వస్తారో ఏమిటో? అన్నయ్యగారూ! నాకైతే ఆ ఆశలేదు! అందరి ముందూ పరువూ, ప్రతిష్ఠా పోయాయి. ఒక్కొక్కళ్లూ వచ్చి ఇలా అడుగుతూ ఉంటే నాకు బతకాలని లేదు!" అని అన్నది.

"ఏమైనా మీతో చెప్పాడా?"

"ఏమిటి అన్నయ్యగారూ! మీరుకూడా ఇలా అడుగుతున్నారు? మీ అందరిలాగే నేనూ ఏ క్షణాన్నయినా వస్తారేమోనని చూస్తున్నాను. నాతో అసలు ఏ విషయాలూ మాట్లాడరు!"

"ఇప్పటికీ ఇలాటి పని చేశాడంటే నేను నమ్మలేకపోతున్నాను అంత ప్రాణస్నేహితుడినై ఉండీ కూడా వాడి మనస్సు తెలుసుకోలేక పోయాను!"

"స్నేహితులతో ఎంతో మంచిగా ఉన్నా నాతో అతను వేరే మనిషి. నేనూ, పిల్లలూ అంటే అతనికి చెప్పలేనంత కోపం, అనిష్టం. ఇంట్లో ఉన్నంత సేపూ కసురుకోవడం, తిట్టుకోవడం రుసరుసలాడుతూ వెళ్లిపోయేవారు! ఒక్కనాడు కూడా రాత్రులు పూర్తిగా ఉండేవారు కాదు రాత్రి ఏ రెండుకో మూడుకో వచ్చేవారు పూర్తిగా తాగి. ఒంటి మీద తెలివి ఉండేది కాదు. ఏమని అడిగితే కొట్టినంత పని చేసేవారు. ఇది రోజూ ఉండే భాగోతమే. అతనితో సుఖంగా సంసారం చేయడం, ఆప్యాయంగా మాట్లాడడం జరిగి ఎన్నేళ్లయిందో! ఆ ఆశే లేదు. నా విచారం అంతా అతను ఇలా తిరిగి తిరిగి ఒంటికి ఏం తెచ్చుకుంటారా? అని ఆ నోటా ఈ నోటా విన్న మాటలు తలచుకుంటే నా ధైర్యం సడలిపోయింది. నా బతుకేమైపోతుందో అని భయం పట్టుకుంది.

"ఇంట్లో ఎదిగొచ్చిన పిల్లలు. తండ్రి ప్రవర్తన ఇలా ఉంటే వాళ్లెలా తయారవుతారో అన్న దిగులు పట్టుకుంది. ఈ విషయాలు ఎవరితో చెప్పుకోను? ఏం చేయాలో తోచలేదు మా వాళ్లకీ విషయాలు చెబితే వాళ్లకు మనోవ్యాధి కలిగించిన దాన్నవుతానని ఎవరికీ చెప్పలేదు! ఈ రోజు మీరు వచ్చి అడిగేసరికి నాలో ఆవేదన ఆగలేదు" అని చెప్పింది.

## పరిణామం

ఒకప్పుడు బ్రిటిష్ ప్రధానిగా నున్న డిస్రైలీ అప్పుడే కొత్తగా పార్లమెంట్ సభ్యుడయ్యాడు.

తన తోడిసభ్యుని భార్యనొక విందులో కలుసుకున్నాడు. వెంటనే తన స్నేహితునికి ఇలా వ్రాశాడు:

"లిందాం లెవిస్ సతిని ఒక విందులో ఎవరోగాని నాకు పరిచయం చేశారు. అందంగా, పొట్టిగా వుంటుంది. ఊరింపుల మనిషి, వాగుడుకాయ. ఖంగుమనే ఆ గొంతు ఎంత పెద్దదో తెలియజేసే శక్తి నాకు లేదు. ఆమె నాతో అన్నది: మౌనంగా విచారంగా ఉన్న మగవాళ్లంటే నా కిష్టం' అని. వెంటనే 'ఆ సంగతి తెలుస్తూనే వుందిగా. నా కేమీ అనుమానం లేదు' అన్నాను నేను."

మరొకనాడు ఆమెను ఒక విందుకు తీసుకువెళ్లమన్న మిత్రురాలితో అన్నాడు: "దేవుడే దిక్కు. ఆమెతో వేగడం ఎవరి తరమూ కాదు అయినా అల్లాహో అక్బర్" అని తనతో తీసుకెళ్లాడు.

కొంతకాలానికి ఆమె మగడు చనిపోయాడు.

మరికొన్నాళ్లకు డిస్రైలీ ఆమెనే పెళ్లి చేసుకున్నాడు. ఆమె తనకంటే పన్నెండేళ్లు పెద్దది.

ఆ దంపతులు అన్యోన్యంగా సంసారం చేశారు కూడాను.

"ఇలా చేస్తున్నాడని నా కెపుడూ అనుమానమైనా కలగలేదే!"

"మీలాటి మంచివాళ్ల దగ్గర మంచిగానే ఉండేవారు గాని అతని అసలు స్నేహితులు వేరు! ఆదివారాల్లో, సెలవల్లోనూ అయితే అసలు ఇంటిపట్టునే ఉండేవారు కాదు. ఆ స్నేహితులతో చెడు తిరుగుళ్లు తిరిగేవారట. నా నోటితో నేను చెప్పలేను అన్నగారూ, అతనికి లేని వ్యసనం లేదు చెప్పుకుంటే సిగ్గుచేటు!" అంటూ నోట్లో కొంగు పెట్టుకొని ఏడవసాగింది.

"ఇంత జరుగుతున్నా నాతో ఒక్క మాటన్నా అనలేదేమమ్మా?"

"ఎవరితో చెప్పినా అతన్నెవరు మార్చగలరు అన్నయ్యగారూ! అన్నిటికీ అతీతమైపోయారు. ఎవరితోనైనా చెబితే పిల్లల్నీ, నన్నూ చంపి పారిపోతానని భయపెట్టేవారు. ఇంటిగుట్టు రచ్చకెక్కుతుందని అన్నీ భరించి నాలో నేనే కుమిలిపోతున్నాను!" అని మరి మాట్లాడలేకపోయింది.

ఇలా ఆమె మనసు విప్పి ఒక్కొక్క విషయం చెబుతూంటే చిత్తరంజన్‌లోని ముసుగులోని మనిషి ఎలాటివాడో, ఎంతటి గుండెలు తీసే మనిషో అర్థమైంది ఆనంద్‌కి.

ఇన్నాళ్లూ గుండెల్లో దాచుకున్న బాధల్ని ఒక్కసారిగా ఆమె చెబుతూంటే యటకు అమాయకుల్లా కనబడేవాళ్లలో ఎలాటి దుర్మార్గం అంతర్గతంగా ఉంటుందో, ఎలాంటి నీచమైన ఆలోచనలు వెర్రితలలు వేస్తుంటాయో అని ఆశ్చర్యపోయాడు.

ఆమెను ఏ విధంగా ఓదార్చాలో ఆనంద్‌కి తెలియలేదు. "పరవాలేదు ధైర్యంగా ఉండండి. తప్పకుండా చిత్తరంజన్ తిరిగి వస్తాడు. ఎలాగో ఒకలాగ ఆ డబ్బు బ్యాంకుకు కట్టేస్తే మరేమీ ఉండదు. మీరూ కాస్త నిబ్బరంగా ఉండండి!" అని చెప్పి ఆనంద్ వెళ్లిపోయాడు.

తర్వాత ఎంతకాలమైనా చిత్తరంజన్ విషయం తెలియలేదు. రానురాను ఆ విషయం మరచిపోయారు. ఒకటి రెండుసార్లు అతని గురించి తెలుసుకుందుకు ఆనంద్ వెళ్లి అతని భార్యకు ధైర్యం చెప్పాడు. తర్వాత ఆమె పిల్లలను తీసుకుని తండ్రి దగ్గరకు వెళ్లిపోయింది.

మళ్లీ ఈనాటికి చిత్తరంజన్ సంగతి తెలిసేరికి ఆనంద్ పోలీసు స్టేషనుకు పరుగెట్టేడు. అక్కడ అతని గురించి అడిగేసరికి.

"అతను ఏదో జబ్బుతో ఉన్నాడు అందుకని గవర్నమెంటు హాస్పిటల్లో జాయిన్ చేశాము" అని చెప్పాడు ఇన్‌స్పెక్టర్. హాస్పిటల్‌కు వెళ్లాడు ఆనంద్.

## డికెన్సు ప్రఖ్యాతి

కార్లైల్, స్నేహితులూ, మతగురువుతో పాటు ఓ జబ్బుమనిషి దగ్గరకు వెళ్లాడు. ఆ రోగి తన ప్రమాదస్థితిని గుర్తించడం లేదని, చాలా జాగ్రత్త పడవలసిందని అట్టే కాలం బతకడం కష్టమని వరుసబెట్టి మతగురువా రోగికి ఉపదేశించాడు.

ఇద్దరూ లేచి కాసేపటికి బయటికి వచ్చారు.

రోగే అన్నాడట: "ఆఁ పరవాలేదు. ఎలాగూ పది రోజుల్లో 'పిక్విక్' ప్రకటన కానే అవుతున్నదిగా?"

ఈ మాట విని కార్లైల్ "దారుణం!.. అయినా ప్రఖ్యాతి అంటే ఇదీ !" అన్నాట్ట.

"అతనికి ఎయిడ్స్ వచ్చింది. ఎయిడ్స్ వార్డులో ఉన్నాడు" అని చెప్పారు.

ఆ మాట విని గచ్చుమనిపోయాడు. కలిసి మెలిసి తిరిగిన ప్రాణస్నేహితుని గురించి ఎలాటి వార్తలు వింటున్నాడు? ఒక్కసారిగా ఒంట్లో శక్తి అంతా పోయినట్లు అయిపోయాడు.

' 'ఎయిడ్స్‌కి మందు లేదు! నివారణే మార్గం' అని బస్సుల మీదా, గోడల మీదా, పత్రికలలో ప్రకటనలకు భయపడలేదా?' అనుకున్నాడు. ఎలా ఉన్నాడో ఏమో అని ఆత్రుతతో ఆ వార్డు వైపు వెళ్లాడు.

అక్కడ ఓ మూల గదిలో ఒంటరిగా మంచం మీద పడుకొని ఉన్నాడు చిత్తరంజన్. మొదట పోల్చుకోలేకపోయాడు. మంచి పర్సనాలిటీతో ఒడ్డూ పొడుగూతో సినిమా హీరోలా ఉండే చిత్తరంజనేనా ఈ వ్యక్తి? అనుకున్నాడు.

"ఎవరూ రాలేదా?" అని నీరసంగా అనుకుంటున్నాడు. ఆ మాటలు ఎక్కడో నూతిలో నుండి వస్తున్నట్టున్నాయి. ముఖం అంతా పీక్కుపోయి ఉంది. అసహనంగా, చాలా బలహీనంగా ఉన్నాడు. లేవడానికి కూడా శక్తి ఉన్నట్టు లేదు.

"నీ కోసం ఎవరా వచ్చేది! ఎవరి భయం వాళ్లది! ఇదిగో ఈ మందు ఇక్కడ పెట్టాను. భోజనం చేశాక వేసుకొని పడుకో!" అని అంటూ నర్స్ వచ్చి అల్లంత దూరం నుండే ఆ మందు బల్లమీద పెట్టి వెళ్లిపోయింది.

"ఇదుగో. ఇదుగో సిస్టర్! దాహం లేవలేను కొంచెం నీళ్ళు ఇచ్చి వెళ్లు. ఎవరూ ఇంకా రాలేదా? దాహం... నోరెండి పోతూంది!" అని అంటున్నా ఆమె వినిపించుకోలేదు. వెళ్లిపోయింది.

"ఇంద నీళ్లు తాగు" అని గ్లాసులో నీళ్లు తీసుకుని తల మీద కెత్తి నోటి దగ్గర పెట్టాడు ఆనంద్. నీళ్లు కూడా అతి కష్టం మీద తాగి

"ఎవరూ?" అని ఆనంద్ తల తిప్పాడు. కంటి రెప్పలు కూడా ఎత్తి చూడలేకుండా ఉన్నాడు.

"నేనా ఆనంద్‌ని."

"నువ్వా ఆనంద్, సరిగా కనబడలేదు. రా ఇలా రా! దగ్గరగా ఊఁ నువ్వేనా వచ్చావు. ఈ వెధవని చూడ్డానికి!" అని అన్నాడు.

దగ్గరగా వెళ్లి కూచున్నాడు. ఆనంద్ లేవలేక లేవలేక లేచి కూర్చున్నాడు చిత్తరంజన్. ఎముకలు తప్ప శరీరంలో ఏమీ లేదు. ఒక అస్థిపంజరం కదిలినట్టు కదిలాడు. ఒళ్లంతా పొక్కులు లేచినట్లు ఉన్నాయి అతి కష్టం మీద ఆనంద్ చేతులు పట్టుకుని భోరున ఏడ్చేశాడు.

"ఏమిట్రా ఇది? ఏమిటిలా అయిపోయావ్!" అని అడిగాడు ఆనంద్.

"అయిపోయిందిరా, అంతా అయిపోయింది! చావుతో చెలగాటం అడాను. కోరుండి చేజేతులా చేసుకున్న పాపానికి శిక్ష అనుభవిస్తున్నాను. నా కొచ్చిన జబ్బేమిటో తెలుసును కదా!"

"ఇలా ఎందుకు జరిగిందిరా!"

"నా కర్మ! ధనబలం చెడు స్నేహ ప్రభావం, మదంతో కళ్లు మూసుకుపోయాయి. వేసిన వెర్రితలలు ఒక్కొక్కటీ కాటువేశాయి!" అని అంటూ సిగరెట్ తీసి వెలిగించాడు. నీళ్లు తాగడానికి శక్తిలేకపోయినా సిగరెట్టు తాగడానికి మాత్రం ఉంది. ఆహా! చెడు అలవాట్లు మాత్రం పుట్టుకు వదలవు కదా, అనుకొని, "ఆరోగ్యం ఇంత చెడిపోయినా ఇది ఇంకా మానలేదా?" అడిగాడు.

"లేదురా మానేసేను. రోజుకు రెండో మూడో-అంతే!"

"మీ వాళ్లెవరైనా వచ్చారా?"

"బాగా ఉన్నన్నాళ్లూ నాకు వాళ్లక్కర్లేకపోయారు. ఇప్పుడు వాళ్లకు నేనెందుకు?"

"నీ భార్యా, పిల్లలూ?"

"నా భార్య ఒక్కతే వచ్చింది. పిల్లల్ని తీసుకురాలేదు. ఇక్కడే ఉండి పోయింది. ఇప్పుడు ఆమే నాకు దిక్కు. ఆమెను నేనెప్పుడూ ఖాతరు చేయకపోయినా కొట్టినా తిట్టినా నాకు సేవలు చేస్తూ ఇక్కడే ఉండిపోయింది. మరెవ్వరూ

తెలిసినా రాలేదు. నా దగ్గరకు రాడానికి అందరికీ భయమే!"

"ఇదేమీ ముట్టుకుంటే వచ్చేది కాదు కదా!"

"రోగం వస్తుందని కాదు. సమాజంలో అవమానకరమైన పని చేసినందుకు అసహ్యం! సంఘంలో చీడపురుగులాటి వాళ్ల మీద జాలి ఎవరికుంటుంది? ఎవరితోనైనా ఏమని చెప్పుకోను? ఒకప్పుడు నేనెవర్నీ ఖాతరు చేయలేదు, ఎవరి మాటా వినలేదు, అందుకే ఇప్పుడు నన్నెవరూ పట్టించుకోవటంలేదు. నా మీద ఎవరికీ సానుభూతి లేదు! అందుకే నన్నందరూ వెలివేశారు. ఇందుకు నేనెవర్నీ తప్పు పట్టడం లేదు. కాని ఏదో బాధ. ఏవో ఆలోచనలు నన్ను చంపేస్తున్నాయి. నాలాంటి జన్మ శత్రువులకైనా రాకూడదు. నేను చేసిన పాపాలు, నా బాధలూ ఎవరితోనైనా చెప్పుకుంటే గాని నాకు శాంతి లేదు కాని, ఎవరూ... ఎవరూ ఒక్కరు కూడా నా గోడు వినేవాళ్లు లేరు. ఎవరూ వినరు!" అని ఆవేశంతో నెత్తికొట్టుకున్నాడు చిత్తరంజన్.

ఇలాటి రోగులను వెలివేసేట్టు చూసేకన్నా ధైర్యం చెప్పి సానుభూతి చూపడం ముఖ్యమని ఆనంద్‌కు తెలుసు కాబట్టి "నేను వింటాను చెప్పు" అన్నాడు

"నన్నిలా చూస్తానని ఎప్పుడన్నా అనుకున్నావా?"

"లేదురా, కలలో కూడా అనుకోలేదు. నిన్నిలా చూడలేకపోతున్నాను!"

"నీతో గడిపిన రోజులు వేరు. నేను పోస్టు గ్రాడ్యుయేషను చేసినపుడు హాస్టలులో గడిపిన రోజులు వేరు. అదుగో ఆ రెండేళ్లే నన్నీవిధంగా తయారుచేశాయి. అక్కడకు వచ్చే స్టూడెంట్లు ఒక్కమారుగా తల్లిదండ్రుల అదుపాజ్ఞలు లేకుండా ఉండడం వల్ల స్వతంత్రజీవితానికి అలవాటు పడిపోతారు. అందరూ అలా అవుతారని కాదు గాని, కొందరు విలాసజీవితం వైపు మారిపోతారు ఇంక వారిని ఎవరూ మార్చలేరు. ఆ విచ్చలవిడి జీవితంలో ఆకర్షణకీ, క్షణికానందానికీ దాసులయిపోతారు. అదుగో ఆ దుర్గతే నాకూ పట్టింది.

"అక్కడ నాకు దొరికిన స్నేహితులందరూ నాలాటివాళ్లే. అందరం కలిసి ఒక క్లబ్బు పెట్టుకున్నాం. అందులో తాగుడూ, మత్తుమందులూ, జూదం-ఇలా అన్నిరకాల వ్యసనాలకు అలవాటు పడిపోయాం. లేతవయసులో ఉన్న మగపిల్లలను బాయ్స్ కింద పెట్టుకొని మాలో మేమే హోమో సెక్సువల్స్


## పింగళి వెంకయ్య
(క్రీ.శ. 1876-1963)

భారతజాతీయ కాంగ్రెస్ పతాకానికి రూపకల్పన చేసిన ప్రజానిధి పింగళి వెంకయ్య. కేంబ్రిడ్జి సీనియర్ పరీక్షలో నెగ్గిన వెంకయ్య, అప్పటి ప్రభుత్వసైన్యంలో చేరి, బోయర్ యుద్ధంలో పాల్గొని స్వదేశానికి తిరిగి వచ్చి రైల్వే కంపెనీలో గార్డుగా పనిచేసి, ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి రహస్యవిప్లవసంఘంలో చేరి, ఉత్తరభారతంలో రహస్యోద్యమాలలో అయిదేండ్లు పనిచేశారు. ఆకాలంలోనే జపాను దేశస్థుడైన ఒక పండితుని వద్ద జపానీ భాషను నేర్చుకున్నారు. తరువాత స్వస్థలానికి చేరి వ్యవసాయం చేపట్టి అనేకపరిశోధనలు జరిపి వ్యాసాలు రచించి, బ్రిటన్‌లోని రాయల్ అగ్రికల్చరల్ సొసైటీలో సభ్యత్వాన్ని ఆర్జించారు. తరువాత బందరులో జాతీయ కళాశాలలో ఉపన్యాసకులయ్యారు.

పింగళి వెంకయ్య 1907లోనే మాతృదేశానికి ఒక జండాను తయారుచేయాలని సంకల్పించాడు. ఆ నాటి నుండి 'మన జాతీయజండా ఏ విధంగా ఉండాలి?' అనే విషయాన్ని గురించి బాగా ఆలోచించసాగారు.1913 నుండి దేశంలోని వివిధప్రాంతాలలో ప్రతి జాతీయమహాసభకు హాజరై నాయకులందరితోను జాతియపతాకం తయారీని గురించి చర్చలు జరపసాగారు. 1916 లో 'భాతదేశానికి జాతీయపతాకం' అనే గ్రంథాన్ని ఇంగ్లీషులో రాసి ప్రచురించారు. ఈ రచనే నేటి త్రివర్ణ జాతీయపతాక ప్రతిష్ఠాపనకు దారితీసింది.

1921లో గాంధీజీ ఆంధ్రదేశ పర్యటనలో విజయవాడ వచ్చినప్పుడు వెంకయ్య గాంధీజీని కలుసుకోగా ఆయనజాతీయ పతాకరూపాన్ని గూర్చి కొన్ని సూచనలు చేశారు. తదనుగుణంగా మధ్యన రాట్నం చిత్రం కలిగిన మూడురంగుల జాతీయపతాకాన్ని వెంకయ్య రూపొందించారు. అదే భారత జాతీయ స్వాతంత్ర్యసమరకాలంలో పతాకంగా స్వాతంత్ర్యయోధుల ఆదరణ పొందింది. స్వాతంత్ర్యసిద్ధి అనంతరం రాట్నానికి బదులుగా అశోకచక్రానికి అందులో స్థానం కల్పించి జాతీయపతాకాన్ని స్వతంత్ర భారతప్రభుత్వం రూపొందించుకున్నది.

జాతీయజెండా రూపకల్పన విషయంలో పింగళి వెంకయ్యచేసిన కృషిని గాంధీజీ 'యంగ్ ఇండియా' అనే పత్రికలో శ్లాఘించారు.



కింద మారిపోయాం! అంతటితో ఆగక పార్కులలోనూ, సినిమా హాళ్ల దగ్గరా రైల్వేస్టేషన్ల దగ్గరా కాపుకాసి అడ్డమైనవాళ్లతోనూ విచ్చలవిడిగా తిరిగాం.

"తర్వాత ఉద్యోగం, పెళ్లి కూడా చేసుకోవడం జరిగినా నా అలవాట్లను మార్చుకోలేకపోయాను. నేనెంత నీచంగా ప్రవర్తించినా నోరు విడిచి తన వాళ్లకు గానీ, పై వాళ్లకు గానీ చెప్పేది కాదు. ఇంత బాధనూ లోలోనే భరించి ఊరుకునేది. పిల్లలకి కొంచెం కొంచెం తెలుస్తున్నా భయంకొద్దీ ఊరుకునేవారు! నా భార్యకూడా వాళ్లకు తెలియకుండా ఉండేందుకే ప్రయత్నించేది.

"రానురాను నా వ్యసనాలకు డబ్బు చాలేది కాదు. ఎలాగైనా డబ్బు సంపాదించి అలవాట్లను తీర్చుకోవడమే నా ఆలోచన. మన ఊరు వచ్చాక కూడా నా పరిస్థితి ఇదే. నీలాటి స్నేహితులకు ఇవేమీ తెలియకుండా జాగ్రత్త పడ్డాను. నాకు కావలసిన డబ్బు ఎవరిస్తారు? చేయవలసిన చోటల్లా అప్పులు చేశాను. అప్పు తీర్చమని అడగడం మాట అటుంచి కనబడితే మళ్లీ అడుగుతానేమోనని వాళ్లే తప్పించుకు తిరిగేవారు! ఇంక న్యాయంగా ఆర్జించే ఉపాయంలేక పక్క దారులు వెతకడం ప్రారంభించాను.

"ఒకనాడు అవకాశం దొరికింది బ్యాంకు డబ్బు పది లక్షలు పట్టుకొని విచక్షణ లేకుండా భార్యాబిడ్డల భవిష్యత్తు కూడా ఆలోచించకుండా ఎవరితోనూ చెప్పకుండా పారిపోయాను. అలా వెళ్లిపోయి కలకత్తా, బొంబాయి, మద్రాసు, హైదరాబాదు ఇలా ఉన్నచోట ఉండకుండా ఫైవ్ స్టార్ హోటల్సులో ఉంటూ జల్సాగా తిరిగాను. కాల్‌గర్ల్సుతో గడిపాను. పోలీసుల కళ్లు కప్పడానికి అనేకపేర్లతో వేషాలతో తిరిగాను. కొన్నాళ్లకి డబ్బంతా కర్పూరంలా హరించుకుపోయింది. ఆశ్చర్యంగా నాలో శక్తి నశించిపోతున్నట్టనిపించింది! తిరగడానికి ఓపిక పోయింది. ఏ దుర్భలక్షణంలోనో ఈ రోగం కాటేసింది. కాని నాకు ఇదని తెలియలేదు. రోజురోజుకూ నన్ను తినడం ప్రారంభించింది!

"అప్పుడు మళ్లీ నా వాళ్లూ, నా భార్యా పిల్లలూ జ్ఞాపకానికి వచ్చారు. మరి బతకనేమోనని భయం పట్టుకుంది. ఎంత తొందరగా వాళ్లని చూద్దామా అనిపించింది. కాని నేను బండి దిగుతుండగానే ఎవరో పోల్చుకుని పోలీసులకు చెప్పేశారు. వెంటనే అరెస్టు చేశారు. కస్టడీ లోనే నేను మొహం తిరిగి పడిపోయాను. డాక్టర్ని పిలిపించారు. అతను హాస్పిటల్‌లో చేర్పించమన్నాడు. అక్కడ టెస్టులన్నీ చేశాక నాకు

## 50 స్వర్ణాంధ్రప్రభ

### ముట్నూరి కృష్ణారావు

(క్రీ.శ. 1879-1945)

సత్యనిరతికి ఏటువంటి భంగం వాటిల్లకుండా, దూషణభూషణాలను లెక్కచేయక కేవలం ప్రజాశ్రేయస్సునే లక్ష్యంగా పెట్టుకొని పత్రికాసంపాదకత్వాన్ని నిర్వహించే చాతుర్యం కలిగి, తనకు తానే సాటిగా పేరు గాంచిన ఆదర్శమూర్తి ముట్నూరి కృష్ణారావు. విద్యార్థిగా వున్నప్పుడే రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి పవిత్రజీవితం ఈయన హృదయంపై చెరగని ముద్ర వేసింది.

1879లో బందరులో జన్మించిన కృష్ణారావు ఆంగ్లంలో మంచి వక్త. 1903 నుండి 1906 వరకు 'కృష్ణాపత్రిక' సంపాదకులుగా ఘాటైన సంపాదకీయాలు, వ్యాసాలు, విమర్శలు చేసి ఆంధ్రప్రజానీకాన్ని చైతన్యవంతం చేసిన గొప్ప పాత్రికేయులు శ్రీకృష్ణారావు. 'ఆంధ్రభారతి' సాహిత్యమాసపత్రికను కూడా ఆయన కొన్నేళ్లు నడిపారు. ప్రముఖులతో కలసి బందరులో ఆంధ్రజాతీయ కళాశాల స్థాపించారు. తివాచి, కలంకారీ, చేనేత పరిశ్రమలను పునరుద్ధరించడానికి కృషిచేశారు. అస్పృశ్యత నిర్మూలనకై పాటుపడ్డారు.

కృష్ణారావు తత్వవేత్త, సాహిత్యవేత్త, స్వాతంత్ర్యసమరయోధుడు. 'కృష్ణాపత్రిక'ను సాంస్కృతికవికాసానికి ప్రతీకగా తీర్చిదిద్దిన మనిషి.



ఎయిడ్స్ అని తేల్చి చెప్పారు.

"అది విన్నాక నాకు భయమూ వేయలేదు! ఏడుపూ రాలేదు. పశ్చాత్తాపమూ కలగలేదు. మనసూ, ఆలోచనా, పని చేయలేదు. అలా కూలబడిపోయాను" అంటూ ఆయాసపడిపోతూ కొంతసేపు ఉండిపోయాడు చిత్తరంజన్.

"తర్వాత నీకంతా తెలిసిదే కదా. నన్నీ హస్పిటల్‌లో పడేశారు. ఇక్కడ ఎవరూ ఏమని అడగరు. నన్ను చూస్తే ఏమైపోతుందో అని భయపడుతున్నారు. మొన్న నా దగ్గర బంధువే ఒకడు వచ్చి ఏమన్నాడో తెలుసా? 'ఎందుకురా నీతి లేని నీ బతుకు? బతికుండి ఎవరికి ఏం లాభం? సిగ్గులేని బతుకెందుకు? నీకీ జబ్బు వచ్చిందని తెలియగానే ఎలాగోలా చచ్చి పోవాల్సింది! నీ వల్ల అందరికీ తలవంపులూ, అప్రతిష్ఠా! ఛీ!' అని చీదరించుకు వెళ్లిపోయాడు. అతను అన్నమాట నిజమే. కాని చావడం ఎలా? ఆఖరికి ఆత్మీయులు కూడా వెలివేసినట్టూ, అంటరానివాళ్లలా చూడడం వల్ల వాళ్లలో సమాజం మీద కసీ, కోపం ప్రవేశిస్తాయి. ఆశించిన సానుభూతి దొరకనినాడు దానికి ప్రతీకారం తీర్చుకుందుకు చూస్తుంటారు.

"ఎయిడ్స్ సోకిన ఆడవాళ్లు సాధ్యమైనంతమందికి ఈ జబ్బు అంటించేందుకు ప్రయత్నిస్తారు. అలాగే కొందరు తమ రక్తాన్ని చిన్నచిన్న ఇంజక్షన్ల రూపంలో పక్కన కూర్చున్న వారికి తెలియకుండా దోమ కుట్టినట్లు గుచ్చి ఏమీ ఎరగనట్టు ఉంటారు! ఎయిడ్స్ రక్తం కలియడం వల్ల ఆ వ్యక్తికి కూడా వచ్చేస్తుంది. మంచివాళ్లు ఒక దీపంతో మరో దీపం వెలిగిస్తే ఇలాటి వాళ్లు తమరోగం ఇంకొకరికి అంటిస్తూంటారు. ఇది వెంటనే తెలియదు. ఏ పదేళ్లకో కనబడి నాలా మృత్యుముఖంలోకి వెళ్లిపోతారు. అంచేత ఆనంద్ జాగ్రత్త ఇలాంటి సంఘద్రోహుల పట్ల జాగ్రత్త. అంతేకాదు, హాస్పిటల్లో రక్తం తీసుకోవలసి వచ్చినపుడూ, ఇంజక్షన్లు తీసుకున్నప్పుడూ, మంగలి షాపుల్లో బ్లేడు వాడినప్పుడూ జాగ్రత్త పడండి! మీ పిల్లలకు మొహమాటం లేకుండా ఈ ఎయిడ్స్ గురించి చెప్పండి! నా జీవితాన్ని ఒక కథ కింద చెప్పు. దీనివల్ల ఎవరు బాగుపడినా నా ఆత్మకు శాంతి లభిస్తుంది " అని చెప్పి ఆయాసంతో ముగించాడు.

అంతలోనే చిత్తరంజన్ భార్య కేరియర్‌తో భోజనం, ఒక సంచీతో పళ్లూ, బిస్కట్లూ పట్టుకువచ్చింది. నన్ను చూసి సిగ్గుతో ఏడుపు దిగమింగుకుని నిలుచుంది.

"ఏమమ్మా బావున్నావా?" అని పలకరించాడు ఆనంద్.

ఆమె ఏమీ జవాబు చెప్పకుండా తన భర్త వైపు చూసి తలదించుకుంది. మరేం అనడానికీ ఆనంద్‌కీ మాటలు రాలేదు.

"పొద్దున్ననుండి ఏం తినలేదు. లేచి కూర్చోండి, భోజనం చేద్దురుగాని" అని అన్నది భుజాలను పట్టుకొని కూర్చోపెడుతూ అతికష్టం మీద కూర్చున్నాడు.

అన్నం బాగా గుజ్జుగా కలిపి ఇచ్చింది. స్పూన్‌తో అన్నం తీసుకుని తినబోయాడు. కాని నోరంతా పూచిపోయినట్టుంది. నాలుక గూడు కట్టిన నెత్తుటి రంగులో నల్లగా ఉంది. తినలేక అక్కడే పెట్టేశాడు. అన్నం నెట్లో పెట్టుకోకుండానే వాంతి చేసుకున్నాడు. మరి కూర్చోలేక మంచం మీద వాలిపోయాడు. ఒళ్లంతా చెమటలు పట్టేసింది. శరీరం వణుకుతూంది. అతని భార్య నోరు తుడిచి అంతా శుభ్రం చేసింది.

ఆమె సహనం, త్యాగం చూసి ఆనంద్ చలించిపోయాడు. విశిష్ట సంప్రదాయవాస్తవం గల మన దేశంలో కాట్టే ఇలా స్త్రీలు నిస్వార్థంతో పరమదుర్మార్గుడైన భర్తని భయంకరమైన ఇలాటి జబ్బులో కూడా వదలకుండా సేవలు చేస్తున్నారంటే వీళ్లకు మగజాతి ఎంత ఋణపడి ఉందో-అనుకున్నాడు. పురాణకాలంలో కుష్ఠురోగి అయిన భర్తను అతని భార్య సుమతి స్వయంగా వెశ్యవాటికకు తీసుకువెళ్లిందంటే ఆశ్చర్యం ఏముంది?

చిత్తరంజ్ కాస్త స్థిమితపడ్డాక అతనికీ, అతని భార్యకూ ధైర్యం చెప్పి ఇవతలకు వచ్చాడు. గేటు వరకూ వచ్చింది ఆమె. ఆ వెంటనే ఓ వెయ్యి రూపాయలు తీసి ఆమె చేతిలో పెట్టాడు ఆనంద్.

"వద్దండి, ఇదెందుకు? మీరు వచ్చారు, అంతే చాలు!" అన్నది.

"ఉంచండి దేనికైనా పనికి వస్తుంది! మరోలా అనుకోకండి!" అన్నాడు.

ఆమె మరేమీ అనకుండా తీసుకున్నదంటే డబ్బు అవసరం ఎంత ఉందో అనుకుని ఒకప్పుడు ఎలా బతికినవాళ్లు ఎలా అయారు-అనుకున్నాడు.

ఆనంద్ తిన్నగా డాక్టరు దగ్గరకు వెళ్లి చిత్తరంజన్ పరిస్థితి గురించి అడిగేసరికి అతను పెదిమ విరిచి "ఇంకెన్నాళ్లో బతకడం కష్టం. మహాఅయితే పది-పదిహేను రోజులు, అంతే " అన్నాడు.

చిత్తరంజన్ మరణించడం సమాజానికి అవసరం. కాని అతని భార్యాపిల్లలకు అతను కావాలి. లేకపోతే తీరని లోటే కదా! కాని ఆ లోటు తీరదు, అతని కథ సుఖాంతం కాదు! ■